**అ**వధుల్లేని గాఢ నీలి సముద్రం – నీలి, తెలుపు గాఢ కాషాయవర్ణాలు మేళవించి నిపుణుడైన చిత్రకారుడు జాళ్ళు జాళ్ళుగా కుంచెతో ధవళయవనిక మీద అద్దినట్లుగా ఆకాశచిత్రం. అందులోనించి మెలమెల్లగా ఈవలికి వస్తున్న ఎర్రటి గోళాకారంలో జగత్సాక్షి. ఎరుపు నుంచి బూడిద రంగులోకి లేత ఎరుపుకి అలా అలా రంగులు మార్చుకుంటున్న ఆ మనోహర బింబమే బీభత్సంగా నిప్పుకణికల్ని విరజిమ్ముతూ....

అప్పటివరకు నవ్వులతో పొంగిపొర్లుతూ, అలల పుష్పాలతో, యౌవనోత్సాహంతో విలసిల్లిన సముద్రంలో హఠాత్తుగా అలజడి.... అంబరానికి ఎగిసే కెరటాలు విషాదమర్మరధ్వనులు !

ఇంతలో దృశ్యం మరొకటి !

# వేట




డా॥ తుర్లపాటి రాజేశ్వరి

చల్లని తల్లి ఒరిచెండమ్మ ! పసుపు రాసిన ముఖాన నిండుగా కుంకుమబొట్టు చేతులలో ఆయుధాలతో, అభయహస్తంతో ఆశీర్వదించే తల్లి – మేలైన సిల్కు చీరతో తళతళ లాడే ఆ అమ్మ కట్టిన చీర నేడు ధూళి ధూసరితమై ఉంది. ఆ తూర్పు అమ్మవారి కండ్ల నుండి.... ఆకాశం చిల్లుపడి కురుస్తున్నట్టుగా ధారా పాతంగా కన్నీరు.... ఒక్కరు కాదు.... ఇద్దరు కాదు.... ఒక సామూహిక రోదన ధ్వని.... ప్రాణికోటి దారుణ ఆర్తరావాలు....!

భయంతో పెద్దకేక పెట్టి లేచి కూర్చుంది. లక్ష్మి కళ్ళు నులుముకుని, నలుపక్కలా చూస్తే గాని ఆమెకి వచ్చింది కలేనని... తెలిసింది కాదు ! భయానికి నాలుక పిడచ గట్టుకుపోయింది. గుండె వేగంగా అదురుతోంది.

గుండెని చేతితో నిమురుకుంటూ లేచి – బిందెలో నీళ్లు ముంచుకుని గ్లాసెడు నీళ్లు తాగింది. అప్పుడు మనసు కొద్దిగా కుదుట పడింది. ఆ గదిలో మంచం మీద ఆమె భర్త కామరాజు, ఉయ్యాలలో బిడ్డ నిద్రలో ఉన్నారు. ముందుగదిలో మామ లోకనాథం గాఢ నిద్రలో ఏవేవో పలవరిస్తున్నాడు. ఈ కల అంటేనే భయం పట్టుకుంది లక్ష్మికి. ఇదే కల లక్ష్మికి ఇంతకుముందు రెండుసార్లు వచ్చింది. కల వచ్చిన ప్రతిసారీ ఆమె మానసం సుడిగాలిలో ఎగిరే ఎండుటాకులా భీతితో అల్లల్లాడి పోతోంది. ఈ ఇంట్లో మరో ఆడతోడు లేదు. ఆమె పెళ్ళయి రాకముందే అత్త గంగమ్మ కాలం చేసింది. మామ లోకనాథం, అత్త గంగమ్మల జాగ్రత్తల వల్ల మారిన పరిస్థితుల వల్ల స్లాబు వేసిన రెండు గదుల ఇల్లూ, ముందూ వెనకా కొంత జాగా అమర్చుకోగలిగారు. లక్ష్మి ఈ ఇంటికి కోడలుగా రావటం ఆమె అదృష్టమేనని చెప్పాలి. ఈ సందులో అన్ని శాఖల జాలరి వాళ్ళూ ఉన్నారు. ఖారువాకులు, ఓడబలిజీలు, బలిజీలు, కెవుతివారు.... కొన్ని సిమ్మెంటు మిద్దెలు.... కొన్ని ఇటుకగోడల మీద రేకులు వేసినవీ, ఎదుటి వీధిలో మట్టి గోడల మీద వరిగడ్డి కప్పిన ఇళ్ళూ ఉన్నాయి. వారు ఇళ్ళని శుభ్రంగా ఉంచుకుంటూ, పిల్లల్ని విద్యా లయాలకి పంపుతున్నారు. అలాంటి కుటుం బాలలో ఒకటి పక్కింటి వీరయ్యది. వీరయ్య చేపల వేటకి వెళతాడు. పీతలు, రొయ్యలు, మాగలు, పాలబొంతలు మొదలైనవి పడి నప్పుడు అతడికి సంతోషంగా ఉంటుంది. కొంతడబ్బు తాగినా, మిగతాది ఇంటి ఖర్చుకి ఇస్తాడు. భార్య ఎర్రమ్మ కష్టసుఖాలు తెలిసిన మనిషి. ముగ్గురు పిల్లలతో తాగుబోతు మొగుడితో సంసారాన్ని నడిపిస్తోంది... అసలు తాగని వాడెవడు జాలరివాళ్ళలో !

ఎర్రమ్మ పేరుకి తగినట్లు ఎర్రటి ఎరుపుచాయ – పొడుగాటి మనిషి. ముఖాన ఎర్రటి బొట్టుతో, కళ్ళనిండుగా కాటుకతో, ముక్కున నత్తు – మెరిసే రాళ్ళ దిద్దుల్తో – ఆకర్షణీయంగా ఉంటుంది. నల్లటి ఒత్తైన జుట్టుని సాధారణంగా కొప్పు పెడుతుంది.

రెండు రోజుల కింద ఒక మధ్యాహ్నం వేళ – మగాళ్ళు ఇంట లేనప్పుడు లక్ష్మి కొడుకుని ఎత్తుకుని ఎర్రమ్మని పలకరించింది. ఎర్రమ్మ వాకిట్లో చింకి చావ మీద చేపల్ని ఆరబెడుతోంది. ఆమె ఎందుకో దిగులుగా ఉన్నట్లు లక్ష్మికి అన్పించింది.

"ఏం పిన్నమా అలగున్నవు"

ఎర్రమ్మ నోరు విప్పింది....

"ఏం సెప్పనే లచ్చుమీ.... పిల్లల్ని మేస్త్రుగారి దగ్గరికి పంపుతున్నమా ఆయనకు డబ్బులియ్యద్దా... డబ్బు వూసు ఎత్తి నామా మీ సిన్నాన్నకి కోపం.... ఆడబతుకు ఏల అడవిల మానై పుట్టటం మేలు...పిల్లలు బందాలు...కాలికి బందాలు..." ఎర్రమ్మ తనగోడు వెళ్ళబోసుకుంది.

ఆడబతుకు అంటేనే బరువూ – బాధ్యతా – నిశ్శబ్దహింస !

ఆడపిల్లగా పుట్టిన ఈ లక్ష్మికి మాత్రం తెలియదా ? అయితే లక్ష్మి ఇవ్వాళ తన కలని గూర్చి ఎర్రమ్మకి చెబుదామనుకుంది. అందుకే ఈ కబుర్లు కాసేపయ్యాక తనకి వస్తున్న కల గూర్చి ఎర్రమ్మకి వివరించింది. ఎర్రమ్మ కాసేపు ఆలోచించి ఇలా చెప్పింది.

"ఏవోనమ్మా.. నాకీ యినయాలు తెలీవు... అయినా సంద్రమంటే మనతల్లి. అది అల్లకల్లోలమైతే. మన బతుకులు అల్లకల్లోల మైనట్టు... గంగమ్మ తల్లి మన్ని కరునించాల ఆ తల్లికి పెతి సంవచ్చరమూ జాతర సేయ్యామా మన మొగాల్లు పాటుకి ఎల్లినదినాన మనము ఆలెప్పుడొస్తారాయని గంగమ్మ తల్లికి దండవెట్టు కుంటూ యెదురు సూడమా ? బర్త ఏట కెల్లిన

## బి.పి.ఆర్.డి డైరెక్టర్ జనరల్ కిరణ్‌బేడీ

**1972**లో పోలీసుశాఖలో ప్రవేశించిన తొలిమహిళ కిరణ్‌బేడీ. సుప్రసిద్ధమైన ఢిల్లీలోని తీహార్‌జైల్‌లో ఆమె పని చేసి 1944లో రామన్ మేగసేసే అవార్డ్ పొందారు.

యునైటెడ్ నేషన్స్ పీస్ నేపింగ్ శాఖలో అందించిన విశిష్ట సేవలకు ఆమెను యు ఎన్ మెడల్‌తో గౌరవించారు. ఇటీవలనే ఆమె బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ శాఖలో డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. రాంగ్ పార్కింగ్‌లో ఉన్న విఐపి కార్లనైనా నిస్సంకోచంగా స్వాధీనం చేసుకోవడంలో ఆమె చూపిన చొరవ చూసిన వారు ఆమెను 'క్రేన్ బేడీ' అనటమూ కద్దు. అలాగే జైలులో అశుభ్ర స్థలాలను శుభ్రం చేయటానికీ ఆమె ముందే ఉంటారు. ఖైదీలకు యోగా, విపాసన, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి ప్రక్రియలలో శిక్షణ ఇప్పించి మెప్పు పొందారు. ఖైదీల ఫిర్యాదులను మానవీయతతో పరిశీలించి బేడీ మేగ్‌సేసే అవార్డ్ సాధించారు.



దినాన భార్యా పుస్తిని తులిసమ్మ కేసి దండ మెడుతుంది. ఏటనుంచి బర్తొచ్చాక పుస్తె మెడల యేసుకుంటది. నువ్వలా సేస్తన్నవా....?

లక్ష్మి ఎర్రమ్మ మాటల్ని శ్రద్ధగా విన్నది. లక్ష్మికి తమ జాతి పద్ధతులు కొన్ని తెలుసు. ఆమె పుట్టిల్లు కమలాపురం. భర్త వేట కెళ్ళినపుడు భార్యలెంత భయపడతారో.... ఆమె తన గ్రామంలో తెలుసుకున్నదే.

"అవును... దేవత అలిగిందంటే మా వూరిల మనారుల్ని పిలిసి మొక్కుకుంతాము. ముడుపుల్ని తీస్తాము. ఆడెట్ట సెబితే అట్ట మెడలతాడు యేసుకోని నిష్ఠగా సేస్తాము."

వారి సంభాషణ పూర్తికాకముందే ఎర్రమ్మ చిన్నకొడుకు అయిదేళ్ళ దానేష్ వచ్చాడు. వాడు పాట పాడుతున్నాడు.

"చిట్టి చిలకమ్మా.... అమ్మ కొట్టిందా.
పాలు పోసిందా... తోటలో కెళ్ళావా"

వాడి మొహంలో మెరుపూ, ఆ పాటా లక్ష్మిని కాసేపు భయానికి దూరంచేశాయి. ఆమె వాడ్ని దగ్గరకు తీసుకుని చిన్న నవ్వు నవ్వింది.

"ఏటి నవ్వు తాన్నవా నన్ను సూసి." అన్నాడు వాడు మహాగడుసుపిండం...!

"నా కన్నం పెట్టే..." అన్నాడు తల్లి కొంగు పట్టుకు లాగుతూ వాళ్ళు ఇంట్లోకి వెళ్ళిపోయారు.

లక్ష్మి ఆ వెంటనే ఈ సారి జాతరలో గంగమ్మ తల్లికి కొత్తచీర, గొర్రెపోతు ఇస్తామని దణ్ణం పెట్టుకుంది. ఆ జాతర దసరా తరువాత, ఒక మంగళవారం నాడు మత్స్యకారులందరూ పండుగ వాతావరణంలో జరుపు కుంటారు. ఊరు ఊరంతా సముద్ర తీరానే ఉంటుంది. అరటి వళ్ళు, కొబ్బరికాయలు, ఊదొత్తులు, కొత్త వస్త్రాలు, కోడి, పంది, గొర్రె, మేక, అన్నంకలశం నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ రోజు ఆటపాటల్తో గడుపుతారు.

గంగమ్మదేవతని శాంతించ మని, తమ తప్పుల్ని క్షమించమని వేడుకుంటారు.

లక్ష్మి అలాగ ఆలోచనల్లో ఉండగానే కామరాజు లేచాడు. వెనక మామ లోకనాథమూ, వాళ్ళిద్దరూ వేటకి వెళ్ళటానికి సిద్ధమవుతుంటే లక్ష్మి రాత్రి చేసి ఉంచిన అన్నం, కూరా, అంబలీ క్యారేజీలో సర్ది చిక్కంలోపెట్టి ఇచ్చింది. అప్పుడు సమయం మూడుగంటలైంది. ఆ తెల్లవారు జామున లక్ష్మి విరబూసిన కొండ మల్లెలా కన్పించింది కామరాజుకి. సందులో సందు చూసుకుని కామరాజు ఆమె నడుంమీద చక్కిలిగిలి పెట్టాడు. లక్ష్మి కళ్ళతోనే అతన్ని వారించింది. ఒక పక్క మావ అక్కడే తిరుగు తున్నాడు మరి!

ఇంతలో ఉయ్యాలలో బిడ్డ కేరు మన్నాడు.

తండ్రీ, తాత ఊయలలో బిడ్డని నా రాజే... రాజు అంటూ రెండు ఊపులు వేశారు. కండ్ల నిండా పిల్లాడిని చూసుకుని "తెర దెబ్బ తినకుంతే.... నీటిల పురుగుల్లా సవ్వకుంతే వొస్తాము... గంగమ్మతల్లీ నమస్కారం" అంటూ బయటికి కదిలారు. లక్ష్మి అలవాటుగా తన మెడలో పుస్తిని తీసి తులసమ్మకి వేసి, నమ స్కారం చేసింది. కదులుతున్న పిల్లాడిని జోలాలీ... జోలాలీ అంటూ ఊపింది. పిల్లవాడు గాఢనిద్రలోకి జారుకున్నాడు. తను కూడా ఇప్పటినుంచి చేసేదేటని నిద్రకుపక్రమించింది.

✿ ✿ ✿

రేయి కురిపించిన హిమవర్షం వల్ల కావచ్చు. సాగరం తెల్లగా కదలిక లేకుండా శవం పోస్టుమార్టమ్ చేశాక, కప్పబడ్డ తెల్ల దుప్పటిలా ఉంది. ఏదో అపరాధం చేసి, ముఖాన్ని సరిగ్గా కన్పించనీయకుండా గుడ్డ కట్టుకున్నవాడిలా మంచుముసుగు ధరించి, మేఘాలవెనకనించి కనీ కన్పించకుండా ఉన్నాడు సూర్యుడు. వేకువ దిగులు దిగులుగా పడమట నుంచి దేవునల్తాడు జంక్షన్‌లో దిగింది. అప్పుడే శ్రీకాకుళం నుంచి వచ్చే బస్‌లో ఇద్దరు వ్యక్తులు దిగారు. ఆ రోడ్డు మీద భావనపాడు వెళ్ళే ట్రక్కర్ కోసం ఎదురు చూస్తూ నిలబడ్డారు.

"ఇలా నిలబడకుండా, వచ్చేపోయే బస్ సర్వీసులతో మనూరిని గొప్ప రేవు తీరంగా మార్చాలని కలలు కన్నాను" అన్నాడు ఒక వ్యక్తి. అతడిపేరు వెంకటరెడ్డి. ఆ స్వరంలో ఎన్ని నిరుత్సాహపు వేదనా రవాలు .

వెంకటరెడ్డి హార్బర్ కోసం ఎంత మందిని కలిసాడు;ఎంతమందిని అభ్యర్థించాడు! అదొక దీక్షలాగ హార్బర్ కమిటీ సాధన అధ్యక్షుడిగా పట్టుదలగా ఊరి స్వరూపాన్ని మార్చాలనే ఏకైక ధ్యేయంతో రెండు దశాబ్దాలు శ్రమించాడు. "1984లో మనూరి దశ తిరిగిం దనే అనుకున్నాం. గవర్నర్ కుముద్‌బెన్ జోషీ

## మాతా అమృతానందమయీ దేవి

అలౌకిక మాతృఛాయతో 20 నుంచి 30 గంటలు ఏమాత్రం విశ్రాంతి కోరకుండా, మంచినీళ్ళైనా తాగకుండా ఆర్త భక్తులను తన కౌగిటలో చేర్చుకునే మాతా అమృతానందమయీదేవి దైవాంశ సంభూతురాలే. అందరిపట్ల ఆమెకు ఒకే ప్రేమ, కనికరం, ఉద్వేగం. కేవలం వానాకాలం చదువుతో ముగించిన ఆమెను ప్రపంచ వ్యాప్తంగా భక్తులు దివ్యమాతగా భావిస్తున్నారు. సాన్‌ఫ్రాన్సిస్కోలో మాతా ఆనందమయీ సెంటర్‌ను 1989లో స్థాపించి దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ఇతర దేశాల్లోను అటువంటి సంస్థలు ఆమె నిర్వహిస్తున్నారు. అనేక మానవ సేవా కార్యక్రమాలను ఆమె చేపట్టారు. వైద్య విద్య న్యాయ అవసరాలు, విధవలకు పింఛన్లు, ప్రకృతి పరిరక్షణ, గృహనిర్మాణం వంటి సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.



"అమ్మ కౌగిలింతలో ఆధ్యాత్మిక శక్తి భక్తులలో ప్రవహిస్తుంది" అంటారు ఆ అనుభూతిని చవి చూచినవారు.

## అభానారాయణ్ లంబా

స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, న్యూఢిల్లీ నుండి మాస్టర్స్ డిగ్రీతో పాటుగా, అర్బన్ డిజైన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లో ఎక్స్‌క్యూటివ్ సభ్యురాలిగా, కలాఘోడా సంస్థ, హార్నిమన్ సర్కిల్ సంస్థలో వ్యవస్థాపక సభ్యురాలిగా, ట్రస్టీగా ముంబైలోని డి.ఎన్.రోడ్‌లో ఉన్న పురాతన సంప్రదాయ కట్టడాలను, వాటి నిర్మాణ తీరులను, వాటి అందాలను ఆమె రికార్డు చేశారు.

అంతేకాదు అభాలో గొప్పదనం ఏమిటంటే పురాతన ఇళ్లను ఆధునిక అవసరాల పేరిట పగలకొట్టడం, కూలగొట్టడం చేసే వాళ్ల దగ్గరికి వెళ్లి సంరక్షించుకోవలసిన ప్రాచీన కట్టడ



సంస్కృతిని గూర్చి వివరించి, వాళ్ళకి ప్రత్యామ్నాయ మార్గాలను చూపెట్టడమే లక్ష్యంగా పని చేయడం విశేషం. అందుకే, 1995 వరకు ఏ రకమైన సంరక్షణ, పర్యవేక్షణ లేకుండా అంతరించిపోయిన పాత గృహసంపదని, భవంతులను 1995 తరువాత అభా తన రక్షణలోకి తీసుకుని, వాటి యజమానులతో మాట్లాడి, పూర్వ సంస్కృతిని భద్రం చేస్తోంది. అందుకే అభా "సంరక్షణల సృష్టికర్త".

రావటం....
శంకుస్థాపన చేయటం.... వేగంగా నిర్మాణాల ప్రారంభం కావటం..." అన్నాడు వర్మ రెడ్డి భుజం మీద చేయి వేస్తూ, ఆ స్పర్శలో వేవేల హిమ సమూహాల సాంత్వనాలు !

రెడ్డీ, వర్మ చిన్ననాటి స్నేహితులు. రెడ్డి కల్లోల సాగరమైతే, వర్మ శాంతంగా ప్రవహించే నది. మంచి గంధపు చెట్టు, మలయపవనానికి ఉన్న బంధమే వాళ్లది. రెడ్డీ వర్మ కృష్ణార్జునుల్లాగ గ్రామాన్ని తీర్చిదిద్దటానికి ప్రయత్నించారు. పడవలు,చేపలు,వలలు అక్కడి ప్రజలజీవితంలో భాగం.నిత్యం సముద్రపు ఆటుపోట్లతో సతమత మయే వాళ్లకి; చదువు అవసరాన్ని గురించి, మద్యపానం వల్ల వచ్చే అనర్థాలను గురించి చెబుతూ ఉండేవారు.

"నిర్మాణాలు ఉహూ ! చేపల వేలం చావిడి, దీపస్తంభం. తక్కినవి అన్నీ కాలగర్భంలో కలుస్తున్నాయి. ఏం సాధించామనీ!" రెడ్డి మనో యవనిక మీద శిథిలమౌతున్న హార్బరు నిర్మాణాలన్నీ దృశ్యమానమయ్యాయి. ఎండనక వాననక తిరిగిన ఆ పోరాట యోధుడి అంత రంగవేదన వర్మ, మానసాన్ని స్పృశించింది.

వర్మ తన చిన్ననాటి జ్ఞాపకాల్లోకి వెళ్ళాడు !

నల్లగా మోటుగా తుమ్మచెట్టులా ఉన్నా రెడ్డిలో పారిజాతపుష్పం లాంటి భావుక హృదయం ఉంది. చిన్ననాడు తమకు చదువు చెప్పిన మాస్టారు రెడ్డిని భావనపాడులో జన్మించిన అపురూప పుష్పం అనేవారు. రెడ్డీ తనూ పోటీలు పడి పుస్తకాలు చదివారు. గోర్కీ అమ్మని, ఠాగూర్ గోరాలో అమ్మని విశ్లేషించి, ఇద్దరి దృక్పథాలని అవగాహనకి తెచ్చుకున్నారు. "కదం తొక్కుతూ పదం పాడుతూ / హృదంత రాళం గర్జిస్తూ" అంటూ శ్రీశ్రీని ఆవేశంగా చదువుకున్నారు.తమజీవితాల్ని ఆదర్శయుతంగా గడపాలనే నిర్ణయం ఆనాడే ఏర్పడింది. నేటి ఈ వేదనకి ఏం జవాబు చెప్పగలడు ? అసలెవరు తను ? రెడ్డి నీడ... ఆవేశక్షణాల్లో అడ్డుకట్ట !

"హార్బర్ డిజైన్‌లోనే దోషముంది. నిపుణులు వచ్చారు చూశారు. ఇసుకమేట తవ్వటానికి ప్రభుత్వం జపాన్ రూపొందించిన యంత్రాన్నీ పంపింది. కానీ ఫలితం శూన్యం" అన్నాడు వర్మ.

"అయినా ప్రజల్లో ముఖ్యంగా కొందరు జాలరుల్లోనే దీనిపట్ల వ్యతిరేకత ఉంది. తరతరాలుగా తాము సాంప్రదాయక పద్ధతుల్లో చేస్తున్న వృత్తిలో మార్పుని వాళ్లు అంగీకరించటానికి సిద్ధంగా లేరేమో.... అజ్ఞానం... అభద్రతా భావం...." సాలోచనగా అన్నాడు రెడ్డి. "కాని ఈ హార్బరు ఏర్పడితే ఈ జిల్లాలో కొన్ని వేల మందికి ఉపాధి దొరికేది. ప్రభుత్వం తలుచుకుంటే. నాయకులకి చిత్తశుద్ధి ఉంటే దక్షిణపుగోడని పొడిగించొచ్చు... భావనపాడుని భావన పురిగా తీర్చి దిద్దొచ్చు" వర్మలో ఇప్పటికీ ఆశ !

చెట్టుదగ్గర ట్రక్కర్ ఆగటంలో రెడ్డీ వర్మలు దగ్గరగా వెళ్ళారు. ట్రెక్కర్ డ్రైవరూ, క్లీనరూ వాళ్లకు తెలిసినవాళ్ళే. వీరిద్దరినీ ఆదరంగా పలకరించారు. స్నేహితులిద్దరూ ట్రక్కర్ ఎక్కగానే ట్రక్కర్ భావనపాడు వైపు పరుగు తీసింది. ఆ ట్రెక్కర్‌లో మరో ఇద్దరు అపరిచిత వ్యక్తులు ! చుట్టం చూపుగా వస్తున్నవారు. ఇద్దరూ పాంట్,షర్టులూ వేసుకుని చదువుకున్నవాళ్ళల్లా ఉన్నారు. అందులో ఎర్రగా, కళ్ళజోడు పెట్టుకున్న అతను డ్రైవర్‌ని అడిగాడు... "ఇంకెంత దూరం....?"

"ఎంత బాబు... వచ్చేశాం నాలుగు ఫర్లాంగులు ఆ జవాబుకి అతను సంతృప్తి చెందినట్లే కన్పించాడు. కానీ మరో ప్రశ్నాబాణం సంధించాడు.

పల్లె... పురం కాకుండా ఈ ఊరి పేరు భావనపాడు ఏమిటో..."

దీనికి జవాబుగా డ్రైవర్ ఏమీ అనలేదు... రెడ్డీ, వర్మ వాళ్ళిద్దరివంక చూశారు. ప్రశ్న అడిగిన అతడి కండ్లలో ఊరిపేరు గురించి తెలుసుకోవాలనే కాంక్షని చదివారు.

ఈ లోపల ట్రెక్కర్ మొగలి పొదలని, సరుగుడు చెట్లని, జీడితోటని దాటుతూ... ముందుకెళుతోంది.

వర్మ మొదలెట్టాడు. "ఈ ఊరు ఒరియా రాజుల పాలనలో ఉన్నపుడు భవానీ పహాడ్ అనేవారని జనశ్రుతి ఉంది. దీనికి నిదర్శనంగా సముద్రపు పక్కగా రాతిగుట్ట ఉంది. ఆ తర్వాత బ్రిటీషువారు ఈ ఊరిని ఎగుమతి దిగుమతులకి అనుకూల ప్రదేశంగా భావించారు. సముద్రతీరాన లైట్‌హౌస్ నిర్మించారు. కానీ వాళ్ళ భావనే పాడు ! అందుకే

భావనపాడు" అపాడు వర్మ.

"అంటే...?" అపరిచితుని ప్రశ్న.

వర్మ అన్నాడు. "దిగుమతులు; సరే ! మైనం, గోనెసంచులు ఓడల్లో దిగేవి. కానీ బ్రిటీషువారు ఇక్కడ నుంచి బియ్యం ఎగుమతి చెయ్యాలనే అనుకున్నారు. దీనికి ప్రజలు సాముహికంగా వ్యతిరేకించారట..."

కళ్ళజోడు వ్యక్తి కళ్ళు మెరిసాయి "బాగుంది... మంచిపని చేశారు. ఇది వీరగున్నమ్మ పుట్టిన ప్రాంతం దరి" అన్నాడు.

వీరగున్నమ్మపేరు ఎత్తేసరికి... రెడ్డిలో ఆశ్చర్యం కలిగింది. "మీరెవరో తెలుసుకోవచ్చా" అన్నాడు.

మేం ఉప్పు వ్యాపారులం... ఎప్పుడూ మా గుమస్తాయే వస్తాడు... మేం వోసారి చూద్దామని వచ్చాం నవ్వేశాడు. "మరి వీరగున్నమ్మా..." రెడ్డి.

"ఈ ప్రాంతమేగా....కొన్ని ఇంటరెస్టులు... అంతే" చిన్నగా నవ్వాడు.

ట్రక్కర్ పాఠశాల ఉన్న బోర్డు దగ్గర ఆగింది. మిత్రులిద్దరూ దిగారు.

కళ్ళజోడు అతడు స్నేహపూర్వకంగా ఇద్దరికి వీడ్కోలు చెప్పాడు. ట్రక్కర్ ముందుకి కదిలింది.

రెడ్డి, వర్మలిద్దరూ రెండు దీపస్తంభాల మధ్య నున్న కాలిబాటలో నుంచి తమ, తమ, ఇళ్ళవైపు నడిచారు.

ఆ దీపస్తంభాలలో ఒకటి బ్రిటీషువారు (1926 - 36) మధ్య కాలంలో నిర్మించింది. ఇంకొకటి 1985లో ప్రభుత్వం నిర్మించింది. రెండూ నేడు శిధిలావస్థకి చేరుకున్నాయి. చరిత్రకి సాక్షీ భూతంగా నిలిచాయి. ఆ పక్కన ఉన్న పెద్ద బావిలోనుంచి నీరు ఎవరో తోడుతున్నారు.

"సముద్రం వొడ్డున ఉప్పునీరుగాక తియ్యటి నీరు పడతాదేటి?" అంటోంది వొక ఆడమనిషి మరో చిన్న కుర్రాడితో, వాడో బాల్చీ పట్టుకునుంచున్నాడు !

✿ ✿ ✿

లక్ష్మి తెల్లవారాక, కాకులు కూస్తుంటే లేచింది. కాలకృత్యాలు తీర్చుకుని, పెరట్లో అంట్ల గిన్నెలన్నీ తోమి అరుగుమీద బోర్లించింది. ఈ పనులు ఆ పనులు చేస్తూ మధ్యలో ఉయ్యాలలో పిల్లాడ్ని చూస్తోంది. ఆ తరువాత చీపురు తీసుకుని వాకిలి వూడ్వటానికి బయటికి వెళ్ళింది. వాకిట్లోకి ఆమె రాగానే పక్కింటి ఎర్రమ్మ, ఎదురింట్లో దానమ్మ మాట్లాడుకుంటూ కన్పించారు. లక్ష్మినిచూడగానే మాటలాపి "ఔనే లచ్చిమీ... ఈ దినం మీ వోల్లు పాటు కెల్లారేటే" అన్నారు.

"ఆ... ఎల్లారు."

లక్ష్మి సమాధానం వినగానే వాళ్ళిద్దరి ముఖాల్లో ఆందోళన కన్పించింది. ఒకరి ముఖాలొంక వొకరు చూసుకుంటున్నారు.

"ఏటయింది" అంటూ లక్ష్మి ఏదో కీడుని శంకిస్తూ చీపుర్ని వరండాలో మూలకి విసిరింది.

అప్పటికి జనం గుంపులు గుంపులుగా సముద్ర తీరంవైపు పరుగెడుతున్నారు. లక్ష్మి గుండెల్లో రైళ్ళు పరుగెత్తసాగాయి.

ఏటయింది..... అలాగ పరుగెత్తు తున్నారేటి?

"ఏవోనమ్మా... మాకు తెల్దు... పదండి... ఎల్దాము" అన్నది ఎర్రమ్మ.

లక్ష్మి ఊయలలో పిల్లాడిని భుజాన వేసుకుని ఇల్లు తాళం పెట్టింది.

ఎర్రమ్మ దానమ్మలతో కలిసి - పరుగులాంటి నడక... ఊళ్ళో జనమందరూ అప్పటికే ప్రభుత్వం హార్బరు కోసం నిర్మించిన రాతిగోడ దగ్గర నిలుచున్నారు. వాళ్ళు సముద్రం వొడ్డున గాలికి కదిలే చెట్లలాగ - కదిలి నిలువెల్లా ఊగిపోతూ - పరిపరి విధాలుగా మాట్లాడుకుంటున్నారు.

అగాధ నీలిసాగరంలో నీరు దేవ దానవులు మంధర పర్వతంతో మధించినట్లుగా అల్లకల్లోలమైనట్లు కదులుతోంది. తీరం నుంచి నీరు వెనక్కి... వెనక్కి వెళుతోంది. ఏనాడో సముద్రంలో మునిగిన బ్రిటీష్ నౌక నేడు దర్శనమిస్తోంది.

ఈరోజు పాటు కెవరు వెళ్ళారనే ఆరాలు మొదలయ్యాయి. లక్ష్మి మొగుడు కామ రాజు, మామ లోకనాథం, ఆ పక్క సందులో జోగయ్య, కూనయ్యలు కూడా వెళ్ళారని తేలింది.

లక్ష్మి సముద్ర తీరంలో మూడు నెలల పసిబిడ్డని ఎత్తుకొని నిలబడి ఉంది. ఆమె మదిలో ఎన్నెన్నో ప్రకంపనాలు...! సముద్రంలో ఈ అలజడి. గంగమ్మతల్లికి కోపమొచ్చిందా? పాటు కెళ్ళిన తమ వాళ్ళు ఏమయ్యారు? రాత్రి

## శోభన కామినేని

అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్‌గా నాణ్యత కలిగిన మందులను, వైద్య సేవలను గ్రామీణ భారతానికి అందించే ప్రయత్నంలో తలమునకలై ఉన్నారు. అంతేకాదు, ఇంకా ఎక్కువగా వారికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో అపోలో ఫార్మసీస్, గాడ్రెజ్ ఆధార్ సంస్థలతో కలిసి ఓ కొత్త సంస్థ అపోలో ఆధార్ ఫార్మాసీస్‌ను సృష్టించి మెరుగైన వైద్య సేవలను సుదూర గ్రామాలకు అందించాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఆ ప్రయత్నంలోనే సుమారు 23 కేంద్రాలను ఈ సంస్థ మొత్తం భారతదేశం అంతటా స్థాపించింది. మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హర్యానా, తమిళనాడు, వెస్ట్‌బెంగాల్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో చాలా ప్రణాళికా బద్ధంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సహకారం అందించే విధానాన్ని విస్తృతం చేస్తున్నారు.



సుమారు రెండు దశాబ్దాల సుదీర్ఘమైన హాస్పిటల్ పరిపాలనా సంబంధిత అనుభవం కలిగిన కామినేని శోభన, అపోలో హాస్పిటల్స్ చైర్మన్ డా॥ ప్రతాప్ సి. రెడ్డిగారి కుమార్తె కావడం విశేషం.

వచ్చి ఆ కల... ఒరిసిండిమ్మ కండ్ల నుంచి కారే కన్నీరు.... తర్వాత ఏడ్పులు... నవ్వే కామరాజు ముఖం అతడి చిలిపిచేష్టలు... దండు గోపాలపురం సంత నుండి చీరలు, పూసలు, గాజులు తెస్తానని చెవిలో గుసగుసలు పోతున్నట్టే ఉంది. ఆ ఉదయపు వేళ సముద్ర తీరాన వీస్తున్న యానగాలి ! జనకోలాహలం... ఆమె కేం పట్టడం లేదు.... ఆమెకి ఒక్కటే దృశ్యం...అది తన ఊరు కమలాపురం.... పాట పాడుకుంటూ, తను ఈడు కన్నెపిల్లలు కామి, కాళిలతో గైరమ్మ వ్రతం చేస్తోంది. గ్రామదేవత శిరసు మీద నున్న మారేడు పత్రి కదిలి... కదిలి కింద పడింది. ఎర్రమ్మ లక్ష్మిని చేత్తో కుదిపి పలకరిస్తోంది "లచ్చిమీ... ఏటవదు ఎందుకలా... ఆలోస్తారు" అంటూ చంటాడ్ని తీసుకొని ఎత్తుకుంది. ఇంతలో రెడ్డి లక్ష్మి దగ్గరగా వచ్చాడు !

రెడ్డి మనసు ఆందోళనగా ఉంది. ఇంట్లో టి.వి.లో దృశ్యాలు ఇవాళ్టి 26 డిసెంబరు 2004. ప్రకృతి విలయతాండవంలో థాయ్‌లాండ్, ఇండోనేషియా, సుమత్రా, అండమాన్, కార్‌నికోబార్, కేరళ, తమిళనాడు... అలా వరసగా... నెల్లూరు... బంగాళాఖాత తీరగ్రామాలు, పట్టణాలు కెరటాల మృత్యుపాశానికి ఎందరో బలి అయ్యారు... అవుతున్నారు.... పాటుకి వెళ్ళిన ఈ నలుగురూ ఏమయ్యారో... అయినా తను ఈ క్షణాన ఇక్కడ ఏమీ తెలీనట్టు నటించడమే మంచిది. మూడు నెలల పిల్లాడితో పదహారేళ్ళపిల్ల... నిన్న గాక మొన్న కాపురానికొచ్చిన ఈ లక్ష్మిని ఏమని ఓదార్చాలి ! ఊరి పెద్దగా తనకిది తప్పదు ! రెడ్డి జీరబోయిన గొంతు సవరించుకున్నాడు.

"ఏవమ్మా.. నీ మొగుడూ మావా తిరిగొస్తారు... అదిగో... దూరాన పడవ జాడ కనిపిస్తోంది." అన్నాడు.

గ్రామప్రజలందరూ అటే చూస్తున్నారు. సముద్ర తీరానికి దగ్గరగా పడవ... అందులో నుంచి దిగుతున్న కామరాజూ... ఇతరులూ.... ఆనందోత్సాహాలతో ప్రజలు వారికి స్వాగతం పలుకుతుంటే రెడ్డి నెమ్మదిగా అన్నాడు "అమ్మా.... నీ మాంగల్యమే నిన్ను కాపాడింది."

ఆకాశంలో సూర్యుడు "చిరుసాన పట్టించి చికిలి సేయించిన గండ్రగొడ్డలి నిశాగహనలతకు లాగ" ప్రకాశిస్తూ కనపడ్డాడు. అది సముద్ర తీరమని – గ్రామ ప్రజలందరూ తమని చూస్తున్నారని స్పృహలేని లక్ష్మి పరుగున వెళ్ళి భర్తని కావలించుకుంది.

ఈ ప్రియా సంగమ దృశ్యాన్ని చూసి రెడ్డి పులకించిపోయాడు. అతడి కళ్ళనుంచి ఆనందబాష్పాలు రాలాయి.

**చినుకు మాసపత్రికకు పంపే కథలు అచ్చులో 3 పేజీలకు మించకుండా పంపవలెను.**


# చినుకు ప్రచురణలు

## విజయవాడ












**మీ అక్షరాలను అందంగాను గ్రంథంగాను మార్చి మా ప్రచురణద్వారా మీకందిస్తాం**

**మీ రచనలు పుస్తకరూపంలో తీసుకురావాలనుకుంటే వెంటనే ఫోన్‌ద్వారా గాని స్వయంగా గాని సంప్రదించండి**

**చినుకు ప్రచురణలు**

27, 28. 3వ అంతస్థు, దత్తాస్ నయాబజార్,
రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా,
గాంధీనగర్, విజయవాడ – 520 003.
✆ 0866-6640595 , సెల్ : 98481 32208
Fax No. 0866-6697375 : : E-mail : editor_chinuku@yahoo.com